# అభివృద్ధికి ఆకర్షితులై బీఆర్‌ఎస్‌లోకి

అమ్రాబాద్, నవంబర్ 18: మండలంలోని బీకే తిర్మలాపూర్, తుర్కపల్లి గ్రామాలకు చెందిన కాంగ్రెస్, బహుజనసమాజ్ పార్టీలకు చెందిన 40 మంది నాయకులు శనివారం ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు సమక్షంలో అచ్చంపేటలో బీఆర్‌ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వారికి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. గత పాలకుల ద్వారా అభివృద్ధి శూన్యం అని బీఆర్‌ఎస్ పార్టీ ద్వారా పల్లెలు, పట్టణాలు కొత్త రూపును దిద్దుకున్నాయని అబివృద్ధిని ఆకాక్షించే నాయకులు బీఆర్‌ఎస్‌లో చేరుతున్నారని నాయకులకు, కార్యకర్తలకు, నా ప్రజలకు ఎల్లప్పుడూ నేను అండగా ఉంటానని ఎమ్మెల్యే తెలిపారు. నిరంతరం ప్రజా సేవకుడై నియోజకవర్గ అభివృద్ధికి తోడ్పడుతూ అంచెలంచెలుగా అభివృద్ధిని చేసి చూపిస్తున్న ఎంగ్ డైనమిక్ ఎమ్మెల్యే గువ్వల పై నమ్మకంతో కాంగ్రెస్, బహుజనసమాజ్ పార్టీకు రాజీనామా చేసి బీఆర్‌ఎస్ పార్టీలో చేరినట్లు పార్టీలో చేరిన నాయకులు తెలిపారు. గువ్వల గెలుపుకు పట్టుదలతో, నిబద్ధతతో మా శక్తి ఉన్నంత వరకు పనిచేస్తామని ఈ సందర్భంగా వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ మండలాధ్యక్షులు రవీందర్‌రెడ్డి, నాయకులు చెన్నకేశవులు, తిరుపతయ్య, మల్లేష్, గ్రామ యువకులు పార్టీలో చేరిన వారు పాల్గొన్నారు.

కాంగ్రెస్, బీఎస్పీ కార్యకర్తలను ఆహ్వానించిన విప్ గువ్వల


అమ్రాబాద్‌లో వివిధ పార్టీ నుంచి బీఆర్‌ఎస్‌లో చేరిన వారితో విప్ గువ్వల బాలరాజు

# కాంగ్రెస్ వస్తే రౌడీరాజ్యం

**• అచ్చంపేట మున్సిపల్ చైర్మన్ నర్సింహాగౌడ్**

అచ్చంపేట, నవంబర్ 18: అచ్చంపేట ప్రశాంతంగా ఉండాలంటే బీఆర్‌ఎస్ పార్టీని గెలిపించాలని మున్సిపల్ చైర్మన్ నర్సింహాగౌడ్ అన్నారు. శుక్రవారం పట్టణంలోని 14వార్డులో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి బీఆర్‌ఎస్ పార్టీని ఆధరించాలని ప్రజలను కలిసి విజ్ఞప్తి చేశారు. ఎమ్మెల్యే గువ్వల బాలరాజును మరోసారి ఆశీర్వదించి కారు గుర్తుపై ఓటువేసి గెలిపించాలని కోరారు. పదేళ్లుగా అచ్చంపేట ప్రశాంతంగా ఉందన్నారు. కాంగ్రెస్ వస్తే దాడులు, రౌడీరాజ్యం వస్తుందన్నారు. ఇప్పుడే దాడులు చేసి బెదిరింపులకు పాల్పడుతున్నారని అచ్చంపేట ప్రజలు ఆలోచించి నిర్ణయం తీసుకోవాలని కోరారు. ఆయన వెంట బీఆర్‌ఎస్ పట్టణ అధ్యక్షుడు పులిజాల రమేశ్, కార్యదర్శి ముక్తాల వెంకటేశ్ పాల్గొన్నారు.


అచ్చంపేట: ఆదర్శనగర్‌లో ప్రచారం చేస్తున్న బీఆర్‌ఎస్‌శ్రేణులు


అమ్రాబాద్: ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు


ఉప్పునుంతల: వెల్టూర్, కొరటికల్‌లో ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్‌ఎస్ శ్రేణులు


చారకొండ: ప్రచారం చేస్తున్న సర్పంచ్ విజేందర్‌గౌడ్, నాయకులు


లింగాలలో ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు


బల్మూరు: అనంతవరం గ్రామంలో ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్న నాయకులు, కార్యకర్తలు


వంగూరు: ఉప్పల్‌పహాడ్ గ్రామంలో ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్న గ్రామ బీఆర్‌ఎస్ నాయకులు

## శ్రీశైలంలో భక్తుల రద్దీ

శ్రీశైలం, నవంబర్ 18: శ్రీశైల భ్రమరాంబికా మల్లికార్జున స్వామి అమ్మవార్లను దర్శించుకునేందుకు వచ్చిన భక్తులతో పురవీధులన్నీ కిటకిటలాడాయి. కార్తీక మాస శోభను సంతరించుకున్న శ్రీశైల మహాక్షేత్రం శనివారం శివ నామస్మరణతో మార్మోగింది. తెల్లవారుజామునే తలనీలాలు సమర్పించి మొక్కులు చెల్లించారు. స్వామిఅమ్మవార్ల దర్శనాలు ఉచిత దర్శనానికి 3 గంటలు, శీఘ్ర, అతిశీఘ్ర దర్శనానికి గంట నుంచి రెండు గంటల సమయం పడుతుండగా, వేలాది మంది ఉభయ దేవాలయాల్లో దర్శనాలు చేసుకున్నట్లు ఆలయ అధికారులు తెలిపారు.

## హత్యా రాజకీయాలు చేస్తున్న వారికి బుద్ధి చెప్పాలి


ఆదర్శనగర్‌లో మాట్లాడుతున్న గువ్వల అమల

అచ్చంపేట, నవంబర్ 18: కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఎలాగైనా గెలుపొందాలని హత్యారాజకీయాలు చేస్తూ దాడులకు పాల్పడుతున్నారని, అలాంటి వారికి తగిన బుద్ధి చెప్పాలని జీబీఆర్ చారిటబుల్ ట్రస్టు చైర్మన్ గువ్వల అమల అన్నారు. పట్టణంలోని ఆదర్శనగర్, 14వార్డులో మహిళలతో సమావేశం ఏర్పాటు చేశారు. సమావేశంలో ఆమె మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వంశీకృష్ణ తన అనుచరులతో ఎమ్మెల్యే గువ్వల బాలరాజును హత మార్చేందుకు కుట్రలు పన్ని దాడులు చేస్తున్నాడని అన్నారు. అచ్చంపేటలో ఎప్పుడైన హత్యల సంస్కృతి ఉండేనా అని ప్రశ్నించారు. ప్రచారంలో ఎక్కడికి వెళ్లిన వెంబడిస్తూ భయబ్రాంతులకు గురిచేస్తున్నారని అన్నారు. నా భర్తపై దాడిచేయగా తృటిలో తప్పించుకున్నారని, లేకుంటే చాలా ప్రమాదం జరిగేదన్నారు. నేను మీ ముందు నిలబడేదాన్ని కాదని ఆవేదన వ్యక్తం చేశారు. నా భర్త గువ్వల బాలరాజును హత మార్చేందకు వంశీకృష్ణ అనేక కుట్రలు పన్ని, ఎక్కడ పడితే అక్కడ దాడులను ప్రోత్సహిస్తున్నారని అన్నారు. చివరికి ప్రచార వాహనాలపై రాళ్లు వేసి దాడులు చేస్తున్నారని అన్నారు. అచ్చంపేట ప్రజలు ఆలోచించాలని ఎవరి పనితీరు ఏవిధంగా ఉన్నదో గమనించాలని అన్నారు. రేపు వాళ్లు అధికారంలోకి వస్తే ఏవిధంగా ఉంటుందో ఆలోచించి నిర్ణయం తీసుకోవాలని కోరారు. అచ్చంపేట ప్రశాంతంగా ఉండాలంటే గువ్వల బాలరాజును మరోసారి ఆశీర్వదించాలని కోరారు. సమావేశంలో మున్సిపల్ చైర్మన్ నర్సింహగౌడ్, మార్కెట్ చైర్‌పర్సన్ అరుణ, వైస్ చైర్‌పర్సన్ శైలజారెడ్డి కాలనీవాసులు పాల్గొన్నారు.

## గువ్వలను భారీ మెజార్టీతో గెలిపిద్దాం


కొత్తకుంటపల్లిలో ప్రచారం నిర్వహిస్తున్న మాజీ జెడ్పీటీసీ మాకం తిరుపతయ్య

లింగాల, నవంబర్ 18: ఎన్నికల ప్రచారంలో భాగంగా మండలంలోని బీఆర్‌ఎస్ శ్రేణులు ఇంటింటి ప్రచారం ముమ్మరం చేశారు. శుక్రవారం మండలంలోని లింగాల, కొత్తకుంటపల్లి, అవుసలికుంట, అప్పాయిపల్లి, దత్తారంలో బీఆర్‌ఎస్ నాయకులు ఎన్నికల ప్రచారం చేపట్టారు. తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన సంక్షేమాభివృద్ధి పథకాలను వివరిస్తూ, బీఆర్‌ఎస్ అభ్యర్థి గువ్వల బాలరాజును అత్యధిక మెజార్టీతో గెలించాలని ఓటర్లను కోరారు. కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ మాకం తిరుపతయ్య, జిల్లా నాయకులు కేటీ తిరుపతయ్య, సింగిల్ విండో చైర్మన్ హన్మంత్‌రెడ్డి, సర్పంచు రవిశంకర్, పర్వతాలు, సింగిల్ విండో డైరెక్టర్ బాల్‌రాజుగౌడ్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

***అండగా నిలబడదాం***

అచ్చంపేట, నవంబర్ 18: అచ్చంపేట నియోజకవర్గంలోని మాదిగలు బీఆర్‌ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే గువ్వల బాలరాజుకు అండగా నిలబడి గెలిపించుకోవాల్సిన అవసరం ఉందని అచ్చంపేట దండోరా తాలూకా నేతలు కడెం బుచ్చయ్య, ఉపసర్పంచ్ వెంకటయ్య, గోపాల్ అన్నారు. శనివారం వంగూరు మండలంలోని ఉమ్మాపూర్, గాజర తదితర గ్రామాల్లో పర్యటించారు. ఆయా గ్రామాల్లో మాదిగలతో సమావేశాలు నిర్వహించారు. నియోజకవర్గంలో అత్యధికంగా ఉన్న మాదిగలు ఈసారి అందరు ఏకతాటిపైకి వచ్చి మాదిగల ఆత్మగౌరవం కోసం గువ్వల బాలరాజును గెలిపించుకోవాల్సిన అవసరం ఉందన్నారు.


గాజరలో ప్రచారం నిర్వహిస్తున్న నాయకులు